ఆరోగ్యశ్రీ పత్రాలు పంపిణీ చేయాలి : డిఎంహెచ్ఒ

చాపాడు : ఈనెల 18 నుంచి ఆరోగ్య పత్రాలను ప్రజలకు పంపిణీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. నాగరాజు పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లకు, సూపర్వైజర్లకు, సిహెచ్ఒలకు, వైద్య సిబ్బందికి తగిన సూచనలు, సలహాలిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ పరిధిలో జరుగుతున్న సాన్స్ కార్యక్రమంపై ఆరా తీశారు. కుష్ఠు వ్యాధి సర్వేను సక్రమంగా చేయాలని సూచించారు. బిసిజి టీకాల గురించి సర్వే చేయాలని సూచించారు. జనవరి మొదటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామని, కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, జాగ్రత్తగా చేపట్టాలని సిబ్బందికి తెలియజేశారు. సిబ్బంది పనితీరు బాగుందని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా ఎపిడమాలజిస్ట్ ఖాజామొహియుద్దీన్, జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారి కె.ఎస్ వి. ప్రసాద్, డాక్టర్ శ్రీవాణి చాపాడు మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య పాల్గొన్నారు.

నాలుగో రోజూ.. అదే పోరు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ వైఎస్ఆర్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. నాలుగో రోజూ అంగన్వాడీల్లో జోరు తగ్గలేదు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకూ సమ్మె ఆపబోమని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. కేంద్రాలకు తాళాలు పగులగొట్టించడం, సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలకు ప్రభుత్వం పూనుకుంటోంది. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

వేంపల్లె: కళ్లకు గంతలు కట్టి నిరసన తెలియజేస్తున్న తులసిరెడ్డి, అంగన్వాడీలు

అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగుల కొట్టడం దుర్మార్గం : పిసిసి

వేంపల్లె : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు చెందిన తాళాలను సచివాలయం సిబ్బందితో, వాలంటీర్లు, వైసిపి నాయకులతో రౌడీయిజం ప్రదర్శించి పగుల కొట్టించడం దుర్మార్గమని పిసిసి మీడియం చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. నాలుగు రోజులు నుంచి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, కెసి బాదుల్లా సంఘీభావం తెలిపారు. పాద యాత్రలో జగన్ ఇచ్చిన హామీలనే అంగన్వాడీలు అడుగుతున్నారని చెప్పారు. మహిళల అగ్ర జ్వాలల్లో వైసిపి మసి అవుతుందని చెప్పారు. వ సమ్మెలో కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్, బాలం సుబ్బ రాయుడు, బద్రి, రాఘవయ్య, వెంకటేష్, చెన్నకేశవ, సుబ్రమణ్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చల్లా బాలాజీ, దస్తగిరి, టిడిపి ఎస్టీ సెల్ పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ సిఐటియు చక్రాయపేట మండల ఇన్ఛార్జి లలితా, సావిత్రి, ఎఐటియుసి నాయకులు సరస్వతితో పాటు పలువురు పాల్గొన్నారు.

సిఎం మాట తప్పారు : 'భూపేష్'



అంగన్వాడీలకు మద్దతుగా నిరసన తెల్పుతున్న భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు : ఎన్నికల ముందు అంగన్వాడీ సమ స్యలను పరిష్కరి స్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ మాట తప్పారని జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి చదివిరాళ్ల భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. నాలుగవ రోజైన శుక్రవారం అంగన్వాడీలు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు తెలుగుదేశం, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరసనలు తెలుపుతుంటే ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు, ప్రభుత్వం అంగన్వాడీ తాళాలను పగలగొడుతూ సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లను ఉపయోగించి ఉద్యమాన్ని నీరుగాడ్చాలన్న కుట్ర చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా ఇంచార్జ్ భూతమాపురం వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి ఏసుదాసు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్, ప్రజా సంఘాల నాయకులు వెంకట్ స్వామి, అంగన్వాడీ నాయకులు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, నర్సమ్మ, సుబ్బలక్ష్మి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఇది నియంత పాలన : 'పుట్టా'



అంగన్వాడీలతోకలిసి నిరసన తెల్పుతున్న పుట్టా సుధాకర్‌యాదవ్

మైదుకూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఓ నియంతలా పాలన సాగిస్తున్నారని మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక సిడిపిఒ కార్యాలయం వద్ద నాలుగవ రోజు అంగన్వాడీల నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు క్రిష్ణ మూర్తి, సిపిఎం నాయకులు షరీఫ్, సిఐటియు నాయకులు ధనలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, టిడిపి నాయకులు దాసరి బాబు, బిపి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ కుర్రా రాధాకృష్ణ, యువ నాయకులు రాకెట్ రఫీ, ధనఫాల రవి గంజికుంట సర్పంచ్ జయభారత్ రెడ్డి పాల్గొన్నారు. **కొండాపురం:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరసన కార్యక్రమాలు శుక్రవారం నాల్గోరోజుకు చేరకుంది. అంగన్వాడీ కార్యకర్తలు నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు. వారి ఆందోళనకు సిపిఐ ,సిపిఎంతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ వ్యతిరేక విధానాలు మానుకోవాలని నినాదాలు చేస్తూ నిరసనలు తెలిపారు. **చాపాడు :** స్థానిక కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని నిరసన తెలియజేశారు. ఎంపిపి టి.లక్ష్మయ్య కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల నాయకులు సుజాత మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలవంతంగా తెరవడం అన్యాయం అన్నారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని ఎన్నికలకు ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలు తెరిచి ఉంచారు. చిన్న పిల్లలు, గర్భిణులు ఎవరూ అంగన్వాడీ కేంద్రాలకు రావడం లేదు. **జమ్మలమడుగు రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలపై నిర్బంధం తక్షణమే ఆపి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శివ నారాయణ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టడం, వైసిపి నేతలు టెంట్లను తీసివేయడం, మహిళలనే గౌరవం లేకుండా బొబ్బిలి ఎమ్మెల్యే మాట్లాడటం సరైంది కాదని వారన్నారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బెదిరింపుల ద్వారా పోరాటం ఆగదని తెలిపారు. **పోరుమామిళ్ల :** అంగన్వాడీ టీచర్లను బొబ్బిలి 'ఎమ్మెల్యే ఒళ్ళు బలిసి సమ్మెచేస్తారా' అనడం దుర్మార్గం సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శుక్రవారం 4వ రోజుకుగు చేరుకుంది. ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు . రామ్మోహన్ రెడ్డి ,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాద్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఓబులాపురం విజయమ్మ , దస్తగిరిమ్మ, జ్యోతిమ్మ, రేణుకమ్మ, లక్ష్మీదేవి ,విజయమ్మ, రమాదేవి, అంగన్వాడీ టీచర్ల హెల్పర్లు పాల్గొన్నారు. **బద్వేలు :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ ఏ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సిడిపిఒ కార్యాలయం నుంచి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం బద్వేలు తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడీ కేంద్రాలను దౌర్జన్యంగా తాళాలు పగలగొడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు 150 పైగా ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్షులు దేవానందం, వ్యవసాయ కార్మిక సంఘం గోపవరం మండల నాయకులు కదిరయ్య, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం షరీఫ్,నాయకులు ఆంజనేయులు, జి.వి. రమణారెడ్డి, ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ఎం. గౌతమి పట్టణ అధ్యక్షురాలు జి. అనంతమ్మ, నాయకురాలు మోక్షమ్మ వడ్డెరవృత్తిదారుల సంఘం నాయకులు జి.సుబ్బరాయుడు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్) పట్టణ నాయకులు సగిలి రాయప్ప, ఓబయ్య సమ్మెకు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సెంటర్లు మూసేసి రూరల్ఐసిడిఎస్ ఆఫీసు వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ధర్నాకు అధ్యక్షులు చంటి ఎలక్ట్రిసిటీ నాయకుడు బాలసుబ్బయ్య (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజు, విరు, చేనేత జిల్లా కార్యదర్శి డి ఓబులేష్, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, అధ్యక్షులు రాణి, సువార్తమ్మ, నాగలక్ష్మి, గీత,రాజి, రామసుబ్బమ్మ ,రాజుపాలెం సెక్టార్ కార్యకర్తలు ఇందిరా, లక్ష్మీదేవి, పద్మ పాల్గొన్నారు.



చాపాడు : విద్యార్థులు లేకపోవడంతో ఖాళీగా కూర్చున్న పంచాయతీ కార్యదర్శి,
బి. మఠం : ఎఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న అంగన్వాడీలు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

బ్రహ్మంగారిమఠం: అంగన్వాడీ భవనాల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐ మూర్తికి అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అంగన్వాడీ సమ్మె 4వ రోజు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐకి వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, అజయ్, అంగన్వాడి వర్కర్ యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడీలపై నిర్బంధం తక్షణమే ఆపండి

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలు, అయాలపై నిర్బంధం తక్షణమే ఆపి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈనెల 12 నుంచి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలను మూసివేసి పోరాటం చేస్తున్నారని వారన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టడం, వైసిపి నేతలు టెంట్లను తీసివే యడం , మహిళలనే గౌరవం లేకుండా బొబ్బిలి ఎమ్మెల్యే మాట్లాడటం సరైంది కాదని వారన్నారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సిబ్బంది గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారన్నారు. పెరుగుతున్న ధరలకు అను గుణంగా వేతనాలను 26,000 ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాటుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రూరల్ ప్రాజెక్టు పరిధిలో సమ్మెకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నగర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు మద్దతు తెలిపారు.

కడప అర్బన్: అంగన్వాడీలనుద్దేశించి మాట్లాడుతున్న మనోహర్

ఉపాధ్యాయుల సమస్యలు పట్టని ప్రభుత్వం : యుటిఎఫ్

- ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి నివాళులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యమేంటని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్ ఉపాధ్యాయులకు సాధారణ బదిలీలను నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు చేపట్టకపోవడం తగదన్నారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు లేక మున్సిపల్ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల మున్సిపల్ విద్యారంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదన్నారు. విద్యాశాఖ పర్యవేక్షణలోకి వచ్చిన తర్వాత కూడా బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించలేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈనెల 30న విజయవాడలో రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, నాయకులు బి.చంద్రశేఖర్, గోపీనాథ్, జి.వెంకటసుబ్బయ్య, అనిల్, వెంకటరమణ, కరిముల్లా నాగరాజు, శివశంకర్,మాలే బాబు, ఎ.డి.దేవదత్తం, కిరణ్ కుమార్, ప్రకాష్ పాల్గొన్నారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఉద్యమ నేత షేక్ సాబ్జి మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

కమిషనర్‌కు సమ్మె నోటీసు

ప్రజాశక్తి - కడప అర్బన్

కార్పొరేషన్ కార్మికులు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం సమ్మెకు సిద్ధమవుతున్నారు. శుక్రవారం సిఐటియు నాయకత్వ బృందం సంబంధిత కార్పొరేషన్ ఇన్ఛార్జి అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో, పాదయాత్రలో మునిసిపల్ కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చారని తెలిపారు. అందులో ప్రధానంగా చేసే పనిలో తేడా లేనప్పుడు జీతం లో తేడా ఏమిటి అని, సమానా పనికి సమాన వేతనం ఇస్తానని, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, కార్మికులను పర్మినెంట్ చేస్తానని చెప్పారన్నారు. కాని జగనన్న ప్రభుత్వం పరిపాలన కాలం ముగింపు దశకు చేరుకున్నా మునిసిపల్ కార్మికులు గుర్తుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో దఫాలు ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించామని పేర్కొన్నారు. అయినా ఈ ప్రభుత్వానికి స్పందించ లేదని విమర్శించారు. తప్పని పరిస్థితుల్లో ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో కి వెళ్లేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం స్పందించి హామీలు నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరం అయితే నిరవధిక సమ్మెకి సిద్ధమని తెలిపారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి విజయ భాస్కర్, గోపి, ఆనంద్, ఎసన్న, శ్రీధర్ బాబు, సుంకర కిరణ్, శివ, నాగరాజు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి :'పుట్టా'

ప్రజాశక్తి -ఖాజీపేట

ఇటీవల తుపాన్ ప్రభావం వల్ల కురిసిన భారీ వర్షాలకు పంటలకు తీవ్ర నష్టం వాటిలిందని, ప్రతి రైతునూ పార్టీలకు అతీతంగా ఆదుకోవాలని, వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మైదుకూరు నియోజకవర్గం ఇన్ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని నాగపట్నం, పత్తూరు గ్రామాల పరిధిలో దెబ్బతిన్న వరి పంటను టిడిపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల పంటలకు నష్టం వాటిల్లిందని పెట్టుబడి రాయితీ, బీమా మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని, రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా పూర్తిగా వైఫల్యం చెందిందని వాపోయారు. రైతు ఆత్మహత్యలు అధికమాయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మి రెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సందుల నాగశివా రెడ్డి, పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, రామానాయుడు, పిచ్చి నాయుడు, నిగినేని పుల్లయ్య నాయుడు, సరిటాల వీరయ్య, తుట్టే రామునాయక్, భూమాయపల్లె సర్పంచ్ కొంగాని వెంకట సుబ్బయ్య యాదవ్, రామ సుబ్బయ్య, పల్లె గంగాధర్, అంకాల్ యాదవ్, రెడ్యం వెంకట్రామి రెడ్డి, జండాల మహబూబ్ బాషా పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్లకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

క్లాప్ డ్రైవర్లకు ఏడు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ కార్మిక సంఘ అధ్యక్షుడు చంటి కోరారు. క్లాప్ డ్రైవర్లు మూడు రోజులుగా తమ జీతాల కోసం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక విజయకుమార్ సర్కిల్ నుంచి గాంధీబొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జి.ఓ.నెంబర్ 7 ప్రకారం డ్రైవర్లకు జీతం రూ.18,500 వర్తింపజేయాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా కట్టాలన్నారు. డ్రైవర్లకు సెలవులు మంజూరు చేయాలన్నారు. వాహనాలకు మరమ్మతులు చేయాలన్నారు. రెడ్డి ఏజెన్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో క్రిస్మస్, సంక్రాంతి పెద్దపండుగలు ఉన్నాయని వేతనాలు అందనిపక్షంలో, పండగపూట భార్యబిడ్డలతో పస్తులుండాల్సిన పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు సమస్యను గుర్తించి బకాయిపడ్డ వేతనాలు వెంటనే చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్లు పవన్, రాజు, విజయ్, శీను, మదన్‌తో పాటు 35 మంది పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

భూపేష్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని టిడిపి ఇన్ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని అంబవరంలో ప్రముఖ వైసిపి నాయకులు రామయ్య తన అనుచర వర్గంతో కలిసి భూపేష్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు లింగారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా అంబవరం రామయ్య భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అంబవరం పంచాయతీలో ప్రతి కార్యకర్త రామయ్యకు సహకరించాలని, ఆయన్ను కలుపుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఆయన రాక పార్టీ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రామయ్య మాట్లాడుతూ తాను మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉన్నానని మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి వైసిపిలోకి వెళ్లిపోయిన తర్వాత ఆయనతోనే ఇంతవరకు కొనసాగనన్నారు. కానీ తనలోని తెలుగుదేశం భావాలు భూపేష్ రెడ్డి దగ్గరికి చేర్చాయన్నారు. భూపేష్ రెడ్డి గెలుపునకు, చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్య మంత్రిగా అవ్వడానికి తన అనుచర వర్గంతో కలిసి దోహదపడతానని తెలిపారు. చివరగా గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను అందించారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పోట్లదుర్తి సి.ఎం. సురేష్ నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, రామయ్య, గోపాల్, శ్రీనాథ్, అనంత నాయుడు, రమేష్, రాజు, చిన్న, గంగయ్య, నారాయణ నాయక్, రామస్వామి నాయక్, శ్రీనివాసులు, సర్పంచ్ సుజాత భాయ్, హరి ప్రసాద్, చౌడయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

అధికారులు తక్షణమే స్పందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి- పెద్దముడియం

ప్రజా సమస్యలపై స్పందించి వారికి వెంటనే పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ విజయరామరాజు ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దముడియంలో కలెక్టర్, జెసి జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఆర్‌డిఒ శ్రీనివాసులతో కలిసి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం నిర్వహించారు. సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ వినతి పత్రాలను స్వీకరించారు. మండలంలోని జె. కొట్టాలపల్లెకు చెందిన చెందిన పలువురు మహిళలు గ్రామంలో ఇరుకైన రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్‌కు విన్నవించారు. ఆయన స్పందిస్తూ వెంటనే స్పందించాలని సంబంధిత ఆధికారులను ఆదేశించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో సమస్యలు అధికంగా ఉన్నట్లు అర్జీలు వస్తున్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని పరిష్కారం చూపాలని సూచించారు. రాజోలి ప్రాజెక్టుపై నీలి నీడలు ఎప్పుడు తొలగిపోతాయని పలువురు రైతులు కలెక్టర్‌ను కోరగా ప్రాజెక్ట్ పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో చర్చించామని ఇంకో రెండు సంవత్సరాలలో రాజోలి రైతుల సమస్యలు తీరిపోతాయని తెలిపారు. సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు మండలంలోని అన్ని శాఖల అధికారులు ,ప్రజా ప్రతినిధులు,ప్రజలు, అర్జీదారులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బారెడ్డి మృతికి టిడిపి సంతాపం

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలోని పాత రామాపురానికి చెందిన జి.వెంకటసుబ్బారెడ్డి మృతి పట్ల పార్టీకి తీరని లోటు అని టిడిపి మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, బద్వేల్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి రోషన్న తెలిపారు. శుక్రవారం వారు మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు సానుభూతి ప్రకటించి టిడిపి ఎళ్లవేళ్లలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమానికి పలువురు టిడిపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి- జమ్మలమడుగు

పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నాలుగున్నర గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జమ్మలమడుగు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.రాజగోపాల్, జమ్మలమడుగు అర్బన్ విద్యుత్ శాఖ ఎఇ డి.రాజబాబు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామన్నారు. వ్యాపారులు, రైతులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించాలన్నారు. **ప్రొద్దుటూరు :** విద్యుత్ పరికరాల నిర్వహణలో భాగంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఇఇ శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8. గంటల నుంచి మధ్యాహ్న ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రొద్దుటూరు రూరల్ అర్బన్ పరిధిలో ఈ అంతరాయం అనివార్యమన్నారు. వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి-కలసపాడు

మండలంలో ఉపాధి దొరక్క వలస వెళ్తున్న కూలీలకు పనులు కల్పించాలని ఎపి దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి యోహాను, జిల్లా కన్వీనర్ ఓబయ్య పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ఈనెలలో అధికారులు కూలీలకు ఉపాధి పనులు కల్పించకపోవడంతో పొట్ట చేత పట్టుకుని ప్రకాశం జిల్లాకు వలస వెళ్తున్నారని పేర్కొన్నారు. వలసలు రోజురోజుకూ అధికమవుతున్నా సర్పంచులు, ప్రజాప్రతినిధులు కూలీలకు ఎందుకు పనులు కల్పించలేదని ప్రశ్నించారు. అక్టోబర్ నుండి ఇప్పటి వరకు కూలీలకు పనులు కల్పించకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోతూ ఉంటే చూస్తూ సహించబోమని పేర్కొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

ప్రజాశక్తి-కడప సిటీ

ప్రతి మహిళా తమ సమస్యలనే ధైర్యంగా ఎదుర్కొనేందుకు ముందుకురావాలని ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ లీగల్ కౌన్సిలర్ ఎస్.పర్వీన్‌నాజ్, దిశా వన్‌స్టాప్ సెంటర్ ఎస్ఐ జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాలలో 'మహిళా లైంగిక వేధింపుచట్టం'పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంస్థలో ఇంటర్నల్ కంప్లయింట్ సెల్ కచ్చితంగా ఉండాలన్నారు. మహిళా ఉద్యోగి తమసమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వీర సుదర్శనరెడ్డి, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అశ్విని, మహిళ అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు. **చింతకొమ్మదిన్నె :** మహిళలకు ఆత్మస్థైర్యం ఎంతో ముఖ్యమని ప్రముఖ న్యాయవాది కె.శిరీష రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో మహిళ సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅ తిథిగా న్యాయవాది హాజరై మాట్లాడుతూ మహిళలకు ఆత్మస్థైర్యంతోపాటు, మానసిక దృఢత్వం ఎంతో ముఖ్యమని తెలిపారు. సమాజంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా తిప్పికొట్టాలని చెప్పారు. స్వశక్తితో ముందుకు సాగాలన్నారు, చదువుతోపాటు నడవడిక సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి మహిళా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని, మహిళలపై జరిగే అత్యాచారాలు, దాడులను అరికట్టి నిందితులకు కఠిన శిక్షలు వేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, సివిల్ విభాగాధిపతి చందన పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న లీగల్ కౌన్సిలర్

సాబ్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు, అంగన్వాడీలు

ఎమ్మెల్సీ సాబ్జీ మృతి తీరని లోటు : యుటిఎఫ్

ప్రజాశక్తి - బద్వేలు

ఉపయోగ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి బద్వేల్ లోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ ఉపాధ్యాయ వృత్తి నుంచి ఉపాధ్యాయ నేతగా అంచెలంచెలుగా ఎదిగిన షేక్ సాబ్జీ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. సర్వీసులో ఉండగానే ఉద్యోగానికి రాజీనామా చేసి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఉంటూ నిరంతరం ప్రజా ఉద్యమాలలో పాల్గొంటున్నారన్నారు. అటు శాసనమండలిలోనూ, ఇటు ప్రజాక్షేత్రంలో నిరంతరం ప్రజా గొంతుకగా ఉంటూ ప్రజల పక్షాన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తున్నారన్నారు. నేడు సైతం అంగన్వాడీల సమ్మెకు వెళ్లి వస్తూ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధారమని వాపోయారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ పట్టణ నాయకులు రమణారెడ్డి ఆంజనేయులు కెవిపిఎస్ నాయకులు రాయప్ప ఓబయ్య పాల్గొన్నారు

పాఠశాల దారిలో కంపచెట్లు వేయడంతో రోడ్డుపై నిల్చున్న విద్యార్థులు

రోడ్డుకు అడ్డంగా ముళ్లకంప ఇబ్బందుల్లో విద్యార్థులు

ప్రజాశక్తి - మైదుకూరు

మండల పరిధిలోని సోమయాజులపల్లె ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారికి అడ్డంగా ముళ్లకంపను వేశారు. దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఆ స్థలం తమదంటూ ఓ మహిళ కంపను రోడ్డుకు అడ్డుగా వేశారు. దీంతో విద్యార్థులు పాఠశాల బయటే ఉండిపోయారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకోని తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ రికార్డులు ప్రకారం ఆ స్థలం పాఠశాలకు చెందిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

ప్రజారోగ్యమే కాంగ్రెస్‌కు ప్రధానం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజారోగ్యమే కాంగ్రెస్ పార్టీకి ప్రధానమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం వారు రోగులను పరామర్శించారు. అనంతరం పలు వార్డుల్లో కలియతిరిగారు. ఆస్పత్రిలో జ్వరంతో చికిత్స పొందుతున్న దిగువ పల్లి నరసింహారెడ్డి, పుల్లయ్యను కలుసు కొని ఆస్పత్రి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చినట్లు వారు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సమ్మెకు 'పుట్టా' సంఘీభావం

మైదుకూరు : పట్టణంలోని స్థానిక తపాలా కార్యాలయం వద్ద గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె దీక్షా శిబిరాన్ని శుక్రవారం మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

జాయింట్ సెక్రటరీగా సుబ్బరాయుడు

ప్రజాశక్తి -ఖాజీపేట

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా మండలంలోని అప్పన పల్లె గ్రామానికి చెందిన పుల్లగూర వెంకట సుబ్బరాయుడు నియమితులయ్యారు. శుక్రవారం పార్టీ కార్యాలయం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా పుల్లగూర వెంకట సుబ్బరాయుడు మాట్లాడుతూ చేనేత రంగం అభివృద్ధికి, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, పార్టీ అగ్ర నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. చేనేత రంగ సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.

బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా భారతి

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బిసి విభాగం కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా వేంపల్లె పట్టణానికి చెందిన ఎంపిటిసి భోజనపల్లె భారతి నియమితులయ్యారు. వైఎస్ఆర్ కుటుంబానికి విధేయత చూపిస్తూ, కుటుంబ శిష్యురాలుగా పేరున్న భారతి ఎన్నిక పట్ల ప్రజాప్రతినిధులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్, విజయమ్మ, భారతి, ఎంపి అవినాష్ తనపై నమ్మకంతో బిసి విభాగం కమిటీలో స్థానం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందుకు కృతజ్ఞతలు వారికి తెలియజేశారు. అలాగే బిసిలకు అన్ని రంగాల్లో, వివిధ విభాగాల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అండగా నిలవడం సిఎం జగన్‌కు సాధ్యమైందన్నారు. రానున్న కాలంలో మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు శ్రమిస్తానన్నారు. బిసి లంటే బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు, బ్యాక్ బోన్ క్లాస్ అని నిరుపించిన ఘనత సిఎం జగన్ దేనన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్ అన్నారు. స్థానిక మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా కార్యక్రమంలో పాల్గొని ప్రతిభను వెలికి తీయాలన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటికీ పేరు నమోదు చేసుకొని వారు ఈనెల 27లోపు నమోదు చేసుకుని కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో విజయం సాధించిచాలని పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు దాసరి చంద్రమౌళి, కళాశాల అధ్యాపక బృందం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

అమరజీవి త్యాగం ఆదర్శనీయం

పొట్టి శ్రీరాములు, సర్దార్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - కడప

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అందరికీ ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతంరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని అన్నారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, యువజన కాంగ్రెస్ సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మధు రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోపూరి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు చిన్న కుళ్లాయప్ప, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మానవ హక్కుల సంగం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, హరి ప్రసాద్, ఆనంద్, సూర్యుడు, సుబ్బరామయ్య పాల్గొన్నారు. **మైదుకూరు:** ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అమ్మవారిశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా పొట్టి విగ్రహం వరకు వెళ్లారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు చేసిన కృషిని కొనియాడారు. పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏలవలి హరికిషన్, సెక్రటరీ డి.వి సునీ ల్, కోశాధికారి ఎలిసెట్టి గురు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు పల్లె వెంకటేశ్వర్లు, శంకురి రమణయ్య, మలిపెద్దు హరినాథ్, కోట సంజీవ్ కుమార్, పబ్బతి వేణుగోపాల్, చిలంకూర్ మారుతి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం మొక్కవోని దీక్షతో ఆమరణ నిరహార దీక్ష చేసిన శ్రీరాములు ఉద్యమ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం పోరాడదామని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనాల.శివ నారాయణ, డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ సంయుక్తంగా తెలిపారు. శుక్రవారం ప్రజా సంఘాల అధ్వర్యంలో ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఓబులేసు, భీమా పాల్గొన్నారు. **చెన్నూరు :** పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కొత్త రోడ్డులోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు రాజేంద్ర ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, వైద్య సిబ్బంది వాసవి క్లబ్ సభ్యులు స్వప్న చంద్ర, బొమ్మిడాల సురేష్ కు మార్, అమరావతి విజయకుమార్, పెద్ద కాశయ్య, సురేష్ కుమార్ పాల్గొన్నారు

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- జమ్మలమడుగు

పోరుమామిళ్లలో ఈనెల 18,19వ తేదీల్లో నిర్వహించబోయే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కడప జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి హుస్సేన్ మియా విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌పి జూనియర్ కళాశాలలో మహాసభ పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అధ్యయనం - పోరాటం నినాదంతో, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యంగా 1970 డిసెంబర్‌లో ఏర్పాటైన భారత విద్యార్థి ఫెడరేషన్ అప్పటి నుంచి ఇప్పటివరకు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అండగా ఉంటోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా విద్యార్థులను సంఘటితం చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ విద్యారంగం బలోపేతం కోసం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని వారు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభజన హామీల అమలకు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం అనునిత్యం పోరాడుతూ గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొంది చుకునేందుకు మహాసభలకు రాష్ట్ర , జిల్లా నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ , నాయకులు ఇర్శద్, యోన, హరి, బాబు పాల్గొన్నారు.

'ఆశా'లపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు : సిఐటియు

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

ఆశా వర్కర్లుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడంలో, కనీస వేతనాలు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నజీర్ అహ్మదుకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు విజయ్‌కుమార్ మాట్లాడుతూ చాలా ఏళ్లుగా ఆశా వర్కర్లుగా పని చేస్తున్న తమకు సరైన గుర్తింపు లేదని, ఉద్యోగ భద్రత కరువైందని పేర్కొన్నారు. అన్ని రకాల పనులు ఆశా వర్కర్లుతో చేయించుకుంటున్న ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రూ. 10లక్షల గ్రూప్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్, మెటర్నిటీ లీవ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు, పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారికి ఆశాలుగా తీసుకోవాలన్నారు. ఎఎన్ఎం, హెల్త్ సెక్రటరీల నియామకాలలో ఆశాలకు వెయిటేజీ ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత ఉద్యోగ భద్రత,కనీస వేతనాలు అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఆశా వర్కర్లు కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలన్నారు.మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్, ఆశా వర్కర్స్ యూనియన్ కౌసల్య, రమాదేవి,మల్లేశ్వరి, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఓబులేసు పాల్గొన్నారు.

టిడిపికి పట్టం కట్టండి : బిటెక్ రవి

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించే నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని, రాబోయే ఎన్నికల్లో టిడిపికి మద్దతిచ్చి పట్టం కట్టాలని టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాయకులు ,కార్యకర్తలతో కలిసి 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం పులివెందులలోని ప్రధాన రహదారుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణం లో అభివృద్ధి పేరుతో వ్యాపారులను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని, సరైన పద్ధతి కాదని, అభివృద్ధి పేరుతో పాత మార్కెట్లో నూతన నిర్మించిన కాంప్లెక్స్ సంబంధించి రోడ్డు వేశారని పేర్కొన్నారు. పులివెందుల ఆనవాయితీగా వస్తున్న దేవర మార్గం ఎత్తు పెంచడం వల్ల సిరిబండి వచ్చేందుకు ఇబ్బందిగా ఉందని వాపోయారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే దేవరకు వచ్చే మార్గానికి పూర్వ వైభవం తెస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మెయిన్ రోడ్ లో ఉన్న ప్రతి ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. రోడ్డుకి ఇరువైపుల తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, చిరు వ్యాపారుల కష్టాలను తెలుసుకుకున్నారు. రాక్షస పాలన ధోరణిని ప్రజలకు వివరిస్తూ, టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు.

మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తున్న బిటెక్ రవి

కార్యక్రమంలో బిటెక్ రవి సోదరుడు జోగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్, మండల కన్వీనర్లు శివమోహన్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, బాల మునిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు సూదన్ రెడ్డి, రాఘవ రెడ్డి, సిద్దారెడ్డి , జిల్లా పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, భాస్కర్ రెడ్డి, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా ప్రకాష్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థుల ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఇఒలు

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యక్తిగత, గ్రూపుల విభాగంలో వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఇఒలు నాగేశ్వర నాయక్, సుబ్బారావు తెలిపారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఎంఇఒలు మాట్లాడుతూ ముద్దనూరు, ఉప్పలూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు తెలిపారు. మండల స్థాయి వ్యక్తిగత విభాగంలో బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఎ.కరిష్మా గైడ్ జయాకర్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫికేషన్ సిస్టం తయారు చేసినట్లు చెప్పారు. గ్రూపు విభాగంలో ఉప్పలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు గైడ్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఎం. శివాజీ,ఎస్.మునికార్తీక్ ఆటోమేటిక్ లేజర్ లైట్ తయారు చేసి రూపొందించినట్లు తెలిపారు. ఉపాధ్యాయ విభాగంలో ముద్దనూరు బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె. హరిప్రియ ఏకో ఫ్రెండ్లీ ఆక్టివిటీస్ టూ టచ్ స్టూడెంట్ అనే ప్రాజెక్టుకు ఎంపికైనట్లు చెప్పారు. ఈనెల19న ప్రొద్దుటూరులోని సిబిఐటి ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొననున్నట్లు చెప్పారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన పరికరాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి .కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజబాబు, శ్రీనివాసులు,నాగ కృష్ణ ప్రసాద్, రవి శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను కలిసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది

పోరుమామిళ్ల : కళాశాల అభివృద్ధికి సహకారం అందించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి మీ తోడ్పాటును అందించాలన్నారు. సర్పంచ్ సానుకూలంగా స్పందించి తమ వంతుగా సహకరిస్తామన్నారన్నారు. కార్యక్రమంలో ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకట రావు, అధ్యాపకులు యంబడి ఈశ్వరయ్య , డేరంగుల గురమ్మ , పిడి నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యనందించడమే లక్ష్యం

పులివెందుల టౌన్ : పేద పిల్లల భవిష్యత్తు బాగుండాలని, కార్పొరేట్ స్థాయి విద్య అందరికీ అందాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యంగా ఉంచుకున్నారని మున్సిపల్ ఇన్‌ఛార్జి వై.ఎస్? మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ కోట్ల రూపాయల ఖర్చుతో మెరుగైన విద్యా బోధన కోసమే బైజుస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారని చెప్పారు. ట్యాబ్‌లో మిగతా ప్రోగ్రామ్స్‌ను ఇన్‌స్టాల్ చేయకుండా పటిష్ట రక్షణ కల్పించారని తెలిపారు.

సమస్యలు వింటున్న ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి పులివెందుల రూరల్

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవానికి అందుతున్నాయని, నవరత్న పథకాలు మళ్లీ అందాలంటే జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం పులివెందులలోని ఆయన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధించిన అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకు జగనన్న ప్రభుత్వసంక్షేమ పథకాలు అందిస్తున్నాయన్నారు, ప్రతి పేదవాడికీ కార్పొరేట్ ఆసుపత్రి తరహాలోఉ చిత వైద్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. అర్హుతున్న ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందుతుందని తెలిపారు. జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఎన్నికలు ఆసన్నమవుతున్న తరుణంలో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను విని, వారిచ్చిన అర్జీలను స్వీకరించి సమస్యలను పరిష్కరింప చేస్తామని హామీ ఇచ్చారు.

నాయకులను సన్మానించిన కళావతి

పులివెందుల రూరల్ : స్థానిక పులివెందుల గంటా మస్తాన్ వీధిలో నివాసముంటున్న గండి ఆలయ సభ్యురాలిగా సోమా కళావతి శుక్రవారం మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మెన్ వరప్రసాద్‌ను, రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులానికి చెందిన తనకు ఆలయ సభ్యురాలిగా ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి , వైఎస్ కుటుంబానికి రుణ పడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు, కౌన్సిలర్ కొండయ్య, రిటైర్డ్ టీచర్ నారాయణ స్వామి, పుల్లయ్య, నాగేంద్ర, మోహన్, సూరి ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాతృత్వమే మానవత్వానికి నిదర్శనం

ప్రొద్దుటూరు: మనిషిని ఎత్తుకు తీసుకెళ్లేది సమాజంలో గుర్తింపునిచ్చేది దాతృత్వమే అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానిక ఉపాధ్యాయ సేవాకేంద్రంలో సేవామృతం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చౌటపల్లికు చెందిన తీట్ల పేద విద్యార్థి విక్టర్‌బాబుకు ప్రొద్దుటూరు నివాసి అమెరికాలో స్థిరపడిన డాక్టర్ రూ. 40 వేలు వెచ్చించి కంప్యూటర్ సామగ్రిని వితరణ చేశారు. వీటిని శుక్రవారం ఒంటేరు చేతుల మీదుగా విద్యార్థికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కిందట దొరసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విక్టర్‌బాబు చదువుకున్నారన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి జెఇఇ మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణుడై అరుణాచల్‌ప్రదేశ్‌లో నీట్ సీటు సంపాదించాడన్నారు. వారి తల్లిదండ్రులు యాకోబు, మేరీసుజాత కూలీ పనులు చేసుకుంటూ తమ కుమారుడిని చదివించడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు సాయికుమార్ వెంకటేష్ ట్రస్ట్ ద్వారా బాసటగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపు దారుణం

ప్రొద్దుటూరు: జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిందని బిజెపి నాయకులు దుయ్యబట్టారు. రాష్ట్ర సంఘ పిలుపుమేరకు పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా శుక్రవారం రాజీవ్‌సర్కిల్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు యూనిట్‌కు రూ.1.45పై వసూలు చేసేవారని జగన్ ప్రభుత్వం వచ్చాక 200 యూనిట్ల నుంచి 30 యూనిట్లకు కుదించి యూనిట్‌కు రూ.4.50పై వసూలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శశిభూషన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బిటెక్ ఫలితాలు విడుదల

పులివెందుల రూరల్ : పులివెందుల జెఎన్‌టియు కళాశాలలో నవంబర్, డిసెంబర్ -2023లలో నిర్వహించిన బిటెక్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ పరీక్షలకు 358 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 315 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు, సప్లిమెంటరీ పరీక్షలకు 177 మంది నమోదు చేసుకోగా 50 మంది ఉత్తీర్ణత అయినట్లు తెలిపారు. ఈ ఫలితాలను కొద్ది సమయంలోనే విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన డాక్టర్ ఎస్.హుస్సేన్‌వల్లి, డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణను ప్రిన్సిపల్ అభినందించారు. పరీక్ష ఫలితాలను కళాశాలల వెబ్‌సైట్‌లో పొందుపరిచామని, విద్యార్థులు తెలుసుకోవచ్చు పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ , పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

ఆర్‌టిసి బస్సుల దారి మళ్లింపు

పులివెందుల రూరల్ : పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న కారణంగా ఆర్‌టిసి బస్సులను దారి మళ్లిస్తున్నామని ఆర్‌టిసి డిఎం రామకృష్ణ, ట్రాఫిక్ సిఐ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి డిపోలోని డిఎం కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల టౌన్‌లో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న కారణంగా ఆదివారం నుంచి బస్సుల రాకపోకలు మార్చుతున్నట్లు వారు తెలిపారు. పులివెందుల కొత్త బస్టాండ్ నుంచి పులివెందుల పాత బస్టాండ్‌కు పార్నపల్లి రోడ్డు మీదుగా ముదిగుబ్బ రింగ్ రోడ్డు, రంగనాయకుల దేవాలయం, రాణి తోపు మీదుగా పాత బస్టాండుకు చేరుకుంటాయన్నారు. కడప,కదిరి నుంచి వచ్చే బస్సులు పులివెందుల పాత బస్టాండ్ నుంచి శ్రీరామ్ హాల్ రోడ్డు, పర్నపల్లి బస్టాండ్ రోడ్డు ద్వారా కొత్త ఆర్‌టిసి బస్టాండుకు చేరుకుంటాయని అని వారు తెలిపారు. సమవేశంలో ట్రాఫిక్ పోలీస్ ఎస్క్మి హాజివల్లి, ఆర్టీసీ అధికారి కుల్లాయప్ప పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గంగుల వీరాంజనేయులు

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పులివెందుల పట్టణానికి చెందిన రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు గంగుల వీరాంజనేయులు శుక్రవారం నియామకమయ్యారు. 20 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కుటుంబానికి విధేయతతో ఉండేవారు. ఆయనకు పదవి రావడం పట్ల ప్రజాప్రతినిధులతో పాటు స్నేహితులు ,బంధువులు , బలిజ సంఘం నాయకులు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ భారతి, ఎంపి అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు కుప్పం ప్రసాదు తనపై నమ్మకంతో వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కమిటీలో స్థానం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు

ప్రకటన

కడప జిల్లా పులివెందుల మండలము మరియు టౌనులో వెలసిన శ్రీ రంగనాథస్వామి వారి క్రొత్త రథము చేయుటకు గాను ఎత్తు 22 అడుగులు వెడల్పు 8.6 అడుగుల సైజు గల రథము చేయుటకు గాను లేబరు చార్జెస్‌కు కొటేషన్సు ఇవ్వవలసిందిగా కోరడమైనది.

ఇట్లు

చైర్మన్ మరియు కార్యనిర్వహణాధికారి